ప్రజాశక్తి

ఆదివారం 6 నవంబర్ 2022 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా





తూతూమంత్రంగా రోడ్ల మరమ్మతులు



- మెయింటినెన్స్ గ్రాంట్లో కోత
- కిలోమీటరుకు రూ.40 వేల నుంచి రూ.20 వేలకు తగ్గింపు
- రూ.2.25 కోట్లు మాత్రమే విడుదల

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

రహదారులు, భవనాలశాఖ (ఆర్ అండ్ బి) పరిధిలోని రహదారులు నిర్వహణకు ఏటేటా ఇవ్వాల్సిన నిధుల మంజూరులో ప్రభుత్వం కోతపెట్టింది. సకాలంలో బిల్లులు చెల్లించడం లేదనే కారణాలతో ఆర్ అండ్ బి రోడ్లకు కాంట్రాక్టర్లు వర్కులు చేయడానికి ఆసక్తి చూపడం లేదు. గత మూడేళ్ళుగా రహదారుల మరమ్మతులు ప్రహసంగా మారాయి. కనీస మరమ్మతులకు నోచుకోని పలు రహదారులపై అడుగుకో గుంత దర్శనమిస్తోంది. ఈ రోడ్లపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. జిల్లాలోని పలు రోడ్లు మరమ్మతులకు ఆర్ అండ్ బి శాఖ టెండర్లు పిలవడం ఆసక్తికరంగా మారింది. ఆర్ అండ్‌బి శాఖ మచిలీపట్నం డివిజన్ పరిధిలో జిల్లాలో వెయ్యి కిలోమీటర్లపైగా రహదారులు విస్తరించి ఉన్నాయి. వీటి నిర్వహణ (ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్)కు కిలోమీటరకు రూ.40 వేలు చొప్పున ప్రభుత్వం గతంలో మంజూరు చేసేది. గత కొన్నేళ్ళుగా వీటి నిర్వహణ అస్తవ్యవస్తంగా మారింది. ఈ ఏడాది కిలోమీటరుకు రూ.20 వేలు మాత్రమే మంజూరు చేసింది. 15 మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లు, ఎనిమిది స్టేట్ హైవే రోడ్లకు రూ. 2.25 కోట్లు మంజూరు చేసింది. టెండరు దశలో ఉన్నాయి. అస్తవ్యస్తంగా తయారైన రోడ్లు మరమ్మతు పనుల్లో జాప్య జరగకుండా అధికార యంత్రాంగం జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

కార్యారూపం దాల్చేదెప్పుడు?

గన్నవరం ఫ్లైవోవర్‌పై ఏర్పడిన గోతిలో పడి ద్విచక్ర వాహనంపై ఇటీవల ప్రయాణం చేస్తున్న భార్యాభర్తలు కిందపడి గాయాలపాలయ్యారు. జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో అధికార పార్టీ కో ఆప్షన్ సభ్యులు ఈ ఫ్లైవోవర్ దుస్థితిని వివరించారు. పామర్రు- మొవ్వ మధ్యలో రోడ్డుపై పలు ప్రాంతాల్లో ఏర్పడిన భారీ గోతులు వర్షం పడిన సమయంలో నీటితో నిండి చెరువులను తలపిస్తున్నాయి. గుడివాడ- కంకిపాడు రోడ్డు పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అవనిగడ్డ- కోడూరు రోడ్డు తీరుపై అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి రమేష్, మాజీ మంత్రి బుద్ధప్రసాద్ మధ్య మాటలు యుద్ధం సాగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవనిగడ్డ పర్యటనలో ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ రోడ్లు మరమ్మతులు, నిర్మాణాలు కార్యారూపం దాల్చాల్సి ఉంది.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య

చంద్రబాబు పర్యటనలో రాయి విసిరిన ఘటనపై

దర్యాప్తు ముమ్మరం

ప్రజాశక్తి-నందిగామ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాన్వాయిపై రాయి వేసిన ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. నందిగామలో శుక్రవారం రాత్రి జరిగిన ఈ ఘటనలో చంద్రబాబు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధు బాబు గాయపడిన విషయం విదితమే. ఈ ఘటన జరిగిన పట్టణంలోని చందర్లపాడు బస్టాండ్ సెంటర్లో సిసి కెమెరాలు లేకపోవటం, అదే సమయంలో కరెంట్ లేకపోవడంతో ఈ కేసు విచారణ పోలీసులకు కత్తిమీద సాములా మారింది. పట్టణంలో పలు చోట్ల ఉన్న సిసి కెమెరాల ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. నిందితుడు ఎవరనేది పోలీసులు ఇంకా గుర్తించలేదు. ఈసంఘటన వెనుక సూత్రదారులు, పాత్రదారులు ఎవరనే కోణంలో విచారిస్తున్నారు. ఇది ఆకతాయిలు చేశారా లేక రాజకీయ కోణంలో చేశారా అనే అంశాలను విచారణ చేస్తున్నారు. ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ అనుచరులు పరిమి కిషోర్, బెజవాడ కార్తీక్‌లపై టిడిపి నాయకులు, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య అనుమానం వ్యక్తం చేస్తూ శనివారం నందిగామ ఎసిపి నాగేశ్వరరెడ్డి, నందిగామ సిఐ కె.సతీష్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. చంద్రబాబు ప్రసంగిస్తున్న సమయంలో టిడిపి బ్యానర్ల వెనుక కిషోర్, కార్తీక్ ఒక కవరులో రాళ్లు పెట్టుకుని ఉన్నారని, చంద్రబాబు కాన్వాయిపై వేసిన రాయి, కవరులో ఉన్న రాళ్లు ఒకే పరిణామంలో ఉన్నాయని టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు.

విచారిస్తున్నాం : ఎసిపి నాగేశ్వర రెడ్డి

చంద్రబాబు కాన్వాయ్‌పై రాయి వేసిన ఘటనపై విచారణ జరుపుతున్నామని నందిగామ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ జి.నాగేశ్వరరెడ్డి తెలిపారు. టిడిపి నాయకులు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి (మిగతా 6లో)

స్కానింగ్ కేంద్రాల్లో నిబంధనలు తప్పనిసరి

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

స్కానింగ్ కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, గర్భస్థ పిండ లింగ నిర్థారణ పరీక్షలు చట్టవేతిరేకంగా నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు వైద్యాధికారులను ఆదేశించారు. లింగ నిర్థారణ పరీక్షల నిషేదిత చట్టం అమలుపై జిల్లా స్థాయి మల్టీమెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ అడ్వజరీ కమిటీ సమావేశం శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 249 రిజిస్ట్రరైన స్కానింగ్ సెంటర్లు ఉన్నాయన్నారు. స్కానింగ్, ఇమేజింగ్ సెంటర్ల అనుమతులకు ప్రభుత్వం నిర్థేశించిన నియమ నిబంధనలను పాటించాలన్నారు. అన్‌లైన్ ద్వారా కొత్తగా రిజిస్ట్రేషన్లు, రెన్యూవల్స్, మాడిఫికేషన్‌లకు సమర్పించే అన్ని డాక్యూమెంట్లను పరిశీలించాలన్నారు. చెక్‌లిస్ట్‌ను తయారు చేసుకుని సమర్పించిన దరఖాస్తులను సరిచూసుకోవాలన్నారు. ప్రతి కేంద్రంలో ను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రిజిష్టర్లను తనిఖీ చేయాలన్నారు. ప్రతి నెల సమావేశాన్ని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయి మల్టీమెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ అడ్వజరీ కమిటీ సభ్యులు మెట్రోపాలిటిన్ సెషన్స్ జడ్జి, ఎసిబి జడ్జి జస్టీస్ వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి మాట్లాడుతూ కొత్త రిజిస్ట్రేషన్లకు సంబంధించి మూడు కేంద్రాలకు, రెన్యూవల్‌కు సంబంధించి నాలుగు కేంద్రాలకు అనుమతులను కమిటీ ఆమోదించిందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ సిపి పి.వెంకటరత్నం, డియంహెచ్‌వో ఎం.సుహాసిని, డిప్యూటి డియంహెచ్‌వో డా. వై నళిని దేవి, డిస్టిక్ టిబి ఆఫీసర్ ఎస్ పద్మావతి, వాసవ్య మహిళ మండలి సెక్రటరి జి. రేష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

ఆరోగ్యశ్రీ అమలు లోపభూయిష్టం

... వీక్షణం 8లో

సత్యబాబుపై అసత్య ప్రచారం తగదు

- వెలంపల్లికి చిత్తశుద్ధి ఉంటే సమస్యలు పరిష్కరించాలి
- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ అభివృద్ధికి కృషి చేసింది సిపిఎం కార్పొరేటర్లేనని, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ అన్నారు. గత రెండు రోజులుగా 50వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి పర్యటిస్తూ డివిజన్ సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు గురించి అవాస్తవాలు మాట్లాడటాన్ని ఆయన ఖండించారు. శనివారం కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో డివి కృష్ణ మాట్లాడుతూ మూడేళ్లుగా పశ్చిమ ఎమ్మెల్యేగా ఉన్న వెలంపల్లి చేసిందేమీ లేదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొండ ప్రాంత వాసులకు పట్టాలు ఇస్తామని నేటికీ ఇవ్వలేదన్నారు. ఈ డివిజన్‌లో ప్రజల పక్షాన నిలబడి, అత్యంత నిజాయితీగా పనిచేయబట్టే రెండు సార్లు గాదే ఆదిలక్ష్మి, రెండు సార్లు బోయి సత్యబాబు సిపిఎం తరపున గెలుపొందిన విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ఏకైక సిపిఎం కార్పొరేటర్‌గా సత్యబాబు సమస్యలపై అధికార పక్షాన్ని నిలదీస్తే సమాధానం చెప్పలేక ఆయన గొంతు నొక్కి, బయటకు పంపేసిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. 50వ డివిజన్‌లో చాలామందికి పెన్షన్లు రద్దు చేశారని, వీటిని ఇప్పించాలని సత్యబాబు అధికారులకు విన్నవించినా ఇంతవరకూ ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యే, మేయర్‌కు చిత్తశుద్ధి ఉంటే సత్యబాబు అడిగిన సమస్యలపై స్పందించి డివిజన అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ డివిజన్‌లో తన గురించి అవాస్తవాలు మాట్లాడితే ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎప్పుడూ లేని విధంగా చెత్తపై పన్ను విధించి పేదల నుంచి బలవంతంగా వసూలు చేయటం సరికాదన్నారు. కెబిఎన్ కళాశాలను, ఆర్‌సిఎం స్కూల్‌కు ఎయిడెడ్ రద్దు చేసి పేద విద్యార్థులకు ఫీజుల భారాలు మోపింది వైసిపి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. నిత్యం ప్రజలతో ఉండబట్టే ఈ డివిజన్‌లో సిపిఎం గత 20 ఏళ్లుగా గెలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, నాయకులు ఎం.కొండా రెడ్డి, కె.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ఎంఎల్‌సి అనుచరులే దాడి చేశారు : టిడిపి

ప్రజాశక్తి-నందిగామ

శుక్రవారం నాడు చంద్రబాబు రోడ్ షో సందర్భంగా కాన్వాయ్ పై రాళ్ళ వేసింది ముమ్మాటికి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్య అనుచరులేనని నందిగామ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడకు నందిగామలో మంచి ప్రజాదరణ చూసి ఓర్వలేక రాళ్ళ దాడి చేయించారని ఆరోపించారు. శనివారం ఆమె స్వగహంలో దేశం పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గుంపులు గుంపులుగా ఎర్పడిన వైయస్సార్ సిపి కార్యకర్తలు ఈ దాడి చేశారని, దాడికి పాల్పడిన వారి ఫోటోలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. చంద్రబాబు నాయుడు రోడ్ షో సందర్భంగా పోలీసులు సైతం సరైన భద్రత ఏర్పాట్లు చేయలేదని ఆక్షేపించారు. నియోజక వర్గంలో అరుణ్ కుమార్ అన్ని వర్గాలను నిలువుదోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సుబాబుల్ పై టన్నుకు రెండు వందలు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఇసుక, మట్టి మాఫియా, జగన్నన ఇళ్ళ స్థలాలలో దోపిడితో పాటు నందిగామలో ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో నందిగామ నియోజకవర్గంలో దేశం పార్టీ విజయబావుటా ఎగుర వేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ యార్డ్ ఛైర్మన్ కోట వీరబాబు, దేశం పార్టీ నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు వీరాస్వామి, చందర్లపాడు మాజీ ఎంపిపి మేకల సుధాకర్, కంచికచర్ల దేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, దేశం పార్టీ 6 వ వార్డు ఇన్చార్జి లాయర్ కరిముల్లా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తంగిరాల సౌమ్య

కొండ ప్రాంతాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 45వ డివిజన్ కొండ ప్రాంతంలో రోడ్లు, మెట్లు, డ్రెయిన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కషి చేస్తున్నట్లు 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య తెలిపారు. శనివారం డివిజన్‌లోని వంగవీటి మోహనరంగా జంక్షన్ వద్ద గల శ్రీను వెల్డింగ్‌షాప్ పక్కన కొండ మీదకి వెళ్ళే రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధురి లావణ్య మాట్లాడుతూ ఈ రోడ్డు ప్రారంభమయ్యే ప్రాంతంలో చాలా క్రిందకి ఉండి చిన్న పాటి వర్షానికి కూడా మునిగిపోయి స్థానికులకు ఇబ్బందిగా ఉందని చెప్పారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు దష్టికి తీసుకు వెళ్లగా ఆయన వెంటనే స్పందించి అధికారులను ఆదేశించిన నేపథ్యంలో నేడు రు.6 లక్షల వ్యయం అయ్యే పనుల్లో భాగంగా ఈ రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలవరపు కష్ణ, ముత్తా వాసు, బైపినేని కోటేశ్వరరావు, బోర మల్లేశ్వర రెడ్డి, పీతల నాగు, ముత్యాల రాంబాబు, సుంకర నారాయణ, యు.వెంకట్రావ్ పాల్గొన్నారు.

నష్టపరిహారం అందజేత

ప్రజాశక్తి-నందిగామ : మతి చెందిన ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం నుండి మంజూరైన ఎక్స్ గ్రేషియోను వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున అందించారు. నందిగామ పట్టణంలోని శాసనసభ్యుల కార్యాలయంలో కేతవీరునిపాడు గ్రామానికి చెందిన కోట చిన్న ఆనందరావు, ఐతవరం గ్రామానికి చెందిన చలమాల సైదులు మండలం పరిధిలో ఉపాధి హామీ కూలీలుగా పనిచేస్తూ మతి చెందడంతో ఎక్స్రేషియోను వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల సుందరమ్మ , ఐతవరం సర్పంచ్ నాయుడు ఉదయలక్ష్మి , ఉపాధి హామీ సూపర్వైజర్ , మండల పార్టీ కన్వీనర్ శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - గంపలగూడెం : గొల్లపూడి గ్రామానికి చెందిన డ్వాక్రా గ్రూపు మహిళలకు త్వరితగతిన రుణాలు ఇప్పించాలని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆదేశించారు. శనివారం మండలంలోని గొల్లపూడి గ్రామంలో 17.5 లక్షలతో నిర్మితమైన ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో రక్షణ నిధి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 60 లక్షల నగదు గోల్మాల్ అయిన విషయం గుర్తు చేశారు.ఈ సందర్భంగా తమ చొరవతో 35 లక్షలు రికవరీ చేసిన సొమ్మును 13 గ్రూపులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఏపీఎంతో రుణాలు త్వరితగతిన బ్యాంకు ద్వారా ఇప్పించాలని ఉద్ఘాటించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి.శ్రీలక్ష్మి, జడ్పిటిసి కోట శామ్యూల్,ఏఎంసీ చైర్మన్ ఎస్.నాగ నర్సిరెడ్డి,పిఎసిఎస్ అధ్యక్షులు పోట్రు శశాంక్,సర్పంచ్ పొట్రు లక్ష్మి,తహసిల్దార్ జి.బాలకష్ణారెడ్డి, పంచాయతీరాజ్ డిఇ చక్రవర్తి,ఏవో బి.సాయిశ్రీ,ఎస్సై వి.సతీష్ కుమార్ పాల్గొన్నారు.

చట్టాలు పట్ల అవగాహన అవసరం : జడ్జి

ప్రజాశక్తి -నందిగామ : గ్రామీణ ప్రాంత ప్రజలకు చట్టాలు పట్ల అవగాహన ఉండాలని నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రమణారెడ్డి పేర్కొన్నారు. నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చట్టాలు పట్ల ప్రజలకు అవగాహన ఉండాలని కోరారు. గ్రామాలలో చిన్న చిన్న సమస్యలను పెద్దల సమక్షంలో పరిష్కారం చేసుకోవాలని కోరారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ అమూల్యమైన సమయాన్ని వధా చేసుకోవద్దని కోరారు. గ్రామస్తులుకు చట్టాలపై అవగాహన కల్పించారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెగంటి జీవరత్నం, ఏజీపీ మట్టా ప్రసాదు, ఎపిపి రంగారావు, మాజీ ఏజీపీ రామకష్ణ, మన్నెం నారాయణరావు, గింజుపల్లి రమేశ్, ఎక్కిరాల హనుమంతరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొనకంచి శ్రీనివాసరావు, విద్యాసాగర్ ,బార్ సెక్రటరీ ఫణీ, గుర్రాల వెంకట రత్నం పాల్గొన్నారు.

అధికారుల మధ్య సమన్వయలోపం

- పారిశుధ్య కార్మికులపై పని భారం

ప్రజాశక్తి-విజయవాడ



నగరంలోని శానిటరీ ఇనిస్పెక్టర్లకు, శానిటరీ సెక్రటరీలకు లోపించిన సమన్వయంతో కార్మికులు ఇబ్బందులు పడు తున్నారు. కృష్ణలంక 22వ డివిజన్‌లో శానిటరీ సెక్రటరీలకు, ఇక్కడ పని చేస్తున్న శానిటరీ ఇనిస్పెక్టర్ మధ్య కోల్డ్ వార్ నడుస్తుంది. డివిజన్‌లో తన ప్రమేయం ఏమి లేదని అంతా శానిటరీ సెక్రటరీలు చూసు కుంటున్నారని శానిటరీ ఇనిస్పెక్టర్ చెప్తుండగా...అంతా ఆయనిష్టమే...తమదేమీ లేదు... కార్మికులకు పని చెప్పాలన్నా... పనిలోకి తీసుకోవాలన్నా అంతా ఆయన రాజ్యమే సాగుతుందని శానిటరీ ఇనిస్పెక్టర్లు అంటున్నారు. శనివారం ఉదయం డివిజన్ విజిట్‌కొచ్చిన ప్రజారోగ్య విభాగం హెల్తాఫీసర్ (ఎఎంఒహెచ్) డాక్టర్ ఇగ్బాల్ హుస్సేన్ శానిటరీ ఇనిస్పెక్టర్ చెప్పిందే ఆలకిస్తూ అదే నిజమనుకొని... సెక్రటరీలు చెప్పే విషయాలను కనీసంగా ఆలకించకపోగా, పనిష్మెంట్ విధించాల్సి వస్తుందని ఒక మహిళా సెక్రటరీని పరుషంగా మాట్లాడటంతో చివరకు ఆమెకి ఏమి చేయాలో అర్ధంకాక తోటి ఉద్యోగుల వద్ద తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలిసింది. శానిటరీ ఇనిస్పెక్టర్- శానిటరీ సెక్రటరీల మధ్య సమన్వయం ఉండేలా చూడాల్సిన హెల్తాఫీసర్ ఒక వైపున కొమ్ము కాస్తూ...తమ పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చాలా బాధగా ఉందంటూ తోటి ఉద్యోగుల వద్ద వారు తమ బాధను వ్యక్తం చేసినట్లు తెలిసింది. వీరి మధ్య ఉన్న వైర్యం చివరకు కార్మికులపై పడి పని భారంతో పాటు కొన్ని సందర్భాల్లో వారు పనిష్మెంట్లు ఎదుర్కోవాల్సి వస్తోంది. గత గురువారం ఉదయం పనిలోకి వచ్చిన ఇద్దరు కార్మికులు మధ్యాహ్నం ఇంట్లో ఉన్న పని వత్తిడి రీత్యా పనిలోకి రాలేకపోవడంతో...ఆ ఇద్దరు కార్మికులకు ఏకంగా వారం రోజులకు పైగా పనిలోకి రావద్దని శానిటరీ ఇస్పెక్టర్ హుకుం జారీ చేసినట్లు తెలిసింది. వాస్తవంగా ప్రతి గురువారం ఒక పూట కార్మికులకు సెలవు. ఆ సెలవును ఉపయోగించుకొని...ఇంటి పనిలో బిజీగా ఉన్నందున పనిలోకి రాకపోవడంతో ఇనిస్పెక్టర్ రోజుల తరబడి పనిలోకి రావద్దనడంతో సుమారు నాలుగైదు వేలు ఆ ఇద్దరు కార్మికులు నష్టపోక తప్పడం లేదు. సెలవు నాడు పనిలోకి రాకపోవడంతో శానిటరీ ఇనిస్పెక్టర్ ఆ ఇద్దరు కార్మికులను పనిలోకి వద్దంటే...సెక్రటరీలు మాత్రం ఆ కార్మికులను పనిలో ఉంచాలని కోరినట్లు తెలిసింది. కార్మికులు అసలే తక్కువుగా ఉన్నారని...ఈ ఉన్న కార్మికులను కూడా పనిలోకి రావద్దంటే ఇక చేసేదెవరని సెక్రటరీలు ప్రశ్నిస్తున్నారు.

ఘనంగా పాండురంగడి నగర రథోత్సవం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్

మచిలీపట్నం చిలకలపూడి పాండురంగడి నగర రథోత్సవం శనివారం నగర పురవీధులలో ఘనంగా నిర్వహించారు. గోల్డ్ ప్రిన్స్ అధినేత చలమల శెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో వివిధ వేషధారణలతో వివిధ వాయిద్యాలతో ప్రత్యేకంగా అలంకరించిన "పాండు రంగడురథం"లో ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ ,జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు ,మహమ్మద్ సమీర్ డివిజన్ ఇన్చార్జిలు పినిశెట్టి వేణు,మహేష్, నాగ ఛాయాదేవి, భాస్కర్ ,శివ, వీరబాబు సుదర్శన్ ,ప్రకాష్ మణిబాబు, గణేష్, చిరంజీవి, రామ్ జ్యోతి ,తరుణ్ ,వివేక్ రాజేషు,చక్రి, కష్ణ జనసేన వీర మహిళలు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు(ఆర్కే ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద) బండి రామకష్ణ ఆధ్వర్యంలో ఊరేగింపులో పాల్గొన్న భక్తులకు అల్పాహారం, బాదం టీ, మంచినీరు జనసైనికులు అందించారు.



పాసు పుస్తకాలివ్వాలని ఆందోళన

ప్రజాశక్తి - తిరువూరు

తమ భూములను రెవిన్యూ సాగు రికార్డులు నమోదుచేయాలని, పట్టా దారు పాస్ పుస్తకాలు మంజూరు చే యాలని, బ్యాంకె రుణాలు, సబ్సిడీ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మండలం లోని ఎర్రమడు గ్రామ సచివాలయాన్ని దళితులు శనివారం ముట్టడించారు. సిపిఎం ఆధ్వర్యంలో 1980లో భూ పంపిణీ చేయాలని చేసిన ఆందో ళన చేసిన ఆందోళన ఫలితంగా ఆర్ ఎస్ నెం.173/ 1 నుండి 13వ గల 70 ఎకరాల సీలింగ్ భూములను అప్పటి ప్రభుత్వం 95 మందికి పంపిణీ చేసి పట్టాలు కూడా మంజూరు చేసిందని దళితులు పేర్కొన్నారు. అప్పటినుండి ఆభూములలో సాగు చేసుకుంటున్న పంటలకు ప్రభుత్వం అందించే పథకా లు, రాయతీయులు రావటంలేదని, దీంతో అప్పులుచేసి వ్యవసాయం చేయాల్సివస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈభూములనే నమ్ము కుని జీవిస్తున్న తమ పేర్లను రెవెన్యూ రికార్డుల్లో నమోదుచేసి ఆదుకోవాలని ఎన్నో ఏళు ్లగా అధికారులకు మొరపె ట్టుకుంటున్నా ఏఅధికారి కనికరించ డం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. త మ డిమాండ్లు సచివాలయ స్థాయిలో పురస్కారం కాకపోతే రెవెన్యూ డివిజ న్ అధికారి కార్యాలయాన్ని ముట్టడి స్తామని దళితులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్య దర్శి సాంబారు వెంకటేశ్వర్లు, నాయకు లు ఎం.ప్రభాకరరావు, తాటి వెంకటేశ్వ ర్లు, బి.జె.సుందరరావు, మాజీ సర్పం చ్ కావూరి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు దొడ్డ నానయ్య, కోపెల నాన య్య, కొత్తపల్లి చిన్న నాగేశ్వరావు, కొత్త పల్లి చిన్ననాగయ్య, కొత్తపల్లి నాగేశ్వ రావు, పగిడిమర్రి కష్ణ, అలవాల ప్రసా ద్, కొత్తపల్లి వెంకట పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న దృశ్యం

బ్యాంకు రుణాల మంజూరు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా)

జిల్లాలో టిడ్కో గహ లబ్దిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ టిడ్కో అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి టిడ్కో గహ సముదాయాల్లో మౌలిక వసతుల కల్పన, లబ్దిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 13,712 టిడ్కో గహాలు మంజూరు చేయగా, వాటిల్లో 10,064 మందికి రూ.356.86 కోట్లు బ్యాంకు రుణాలు అవసరం కాగా, ఇప్పటి వరకు 4,730 మందికి రూ.123 కోట్లు మాత్రమే మంజూరు చేయడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ ఆయా బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాల మేరకు సత్వరమే రుణాలు మంజూరు చేయాలని బ్యాంకు కంట్రోలర్లను ఆదేశించారు. మచిలీపట్నంలో 2,304, ఉయ్యూరులో 2,496 మంది లబ్దిదారు లకు టిడ్కో గహాలు కేటాయిం చినట్లు తెలిపారు. గుడివాడలో డిసెంబర్ 21న ముఖ్య మంత్రి చేతుల మీదుగా టిడ్కో గహాల పంపిణీ ఉంటుందన్నారు. గుడివాడలో 8,912 టిడ్కో గహాలు కేటాయించగా వీరిలో 7,328 మంది లబ్దిదారులకు 262.51 కోట్ల రూపాయలు రుణాలు అవసరం కాగా ఇప్పటి వరకు 3,423 మంది రూ.91.67 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మిగతా 1584 మంది లబ్దిదారులకు 300 చ.అడుగుల ఫ్లాట్స్ ఒక రూపాయికే రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుం దన్నారు.



గుడివాడలో 7,328 మందికి బ్యాంకు రుణాలు అవసరం కాగా ఇప్పటి వరకు 6,400 మంది లబ్దిదారుల డాక్యు మెంటేషన్ చేసిన దరఖాస్తులు మాత్రమే బ్యాంకులకు పంపడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెండు రోజుల్లోగా మిగతా దరఖాస్తులన్ని బ్యాంకులకు రుణ మంజూరుకు సమర్పించాలని మెప్మా పీడీ, గుడివాడ మున్సిపల్ కమీషనర్ను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల, గుడివాడ ఆర్డీఓ పద్మా వతి, గుడివాడ, మచిలీపట్నం, ఉయ్యూరు మున్సిపల్ కిషనర్లు, ఎల్ డి ఎం సాయిరామ్, పీడీ మెప్మా విశాలాక్షి, బ్యాంకుల కంట్రోలర్లు పాల్గొన్నారు.



గుత్తికొండ ప్రసాద్‌కు పరామర్శ

ప్రజాశక్తి-మొవ్వ : మండల పరిధిలోని కోసూరుకు చెందిన సీనియర్ సిపిఎం నాయకుడు గుత్తికొండ ప్రసాద్ అనారోగ్యంతో బాధ పడుతుండగా శనివారం నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య సమస్యలను కుటుంబ సభ్యులు గుత్తి కొండ జ్యోతి, సూరపనేని సుందరయ్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయనను పరామర్శించిన వారిలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ఆర్ రఘు, మురాల రాజేష్, శీలం నారాయణరావు, చల్లపల్లి మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, మండల నాయకులు మహమ్మద్ కరీముల్లా ఉన్నారు.

మహాసభను జయప్రదం చేయాలని
గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఏపీ బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఏడవ రాష్ట్ర మహాసభలు గుడివాడలో ఈనెల 10,11 తేదీలలో జరుగుతాయని వాటిని జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి పిల్లి నరసింహారావు కోరారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఉయ్యూరు శ్రామిక భవనంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఉద్ధరించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని, పెండింగ్ క్లైములు కార్డులు వెంటనే విడుదల చేయాలని, నిర్మాణ కార్మికుడిని జీవితకాలం సంక్షేమ బోర్డులో కొనసాగించాలని, భవన నిర్మాణ కార్మికులందరికీ వద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్ అమలు చేయాలని, ఇసుకను ఉచితంగా అందించి బిల్డింగ్ మెటీరియల్ ప్రభుత్వ ఆధీనంలో చూడాలని డిమాండ్ చేశారు. గుడివాడ లో జరిగే మహాసభలకు 26 జిల్లాల నుండి 400 మంది ప్రతినిధులు పాల్గొంటారని, పాత మున్సిపల్ కార్యాలయం నుండి నూతన మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.వి గోపాలరావు వి పెదబాబు జిల్లా సిఐటియు నాయకులు షేక్ ఇస్మాయిల్ సిద్దినేని ప్రసాద్ అడపాక రాంబాబు సజ్జ బాలగంగాధర్ తిలక్ సిహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి : ఎంపిడిఓ

ప్రజాశక్తి-పెదపారుపూడి

మండలంలోని మోపర్రు గ్రామంలో గ్రామ అభివద్ధి ప్రణాళిక, హౌసింగ్‌లపై టి తామహాలక్ష్మి గ్రామ సభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను గుర్తించి కూలీలకు ఉపాధి కల్పించాలన్నారు. అనంతరం' మారుతి మహిళా సొసైటీ స్వచ్ఛంద సేవ సమస్త ఆధ్వర్యంలో జల జీవన్ మిషన్‌లో భాగంగా నీరు ప్రాధాన్యతను తెలియజేస్తూ గ్రామసభ టి .యల్. పి. రాధా లక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్పంచ్ జూపల్లి రాజేశ్వరి, యు పిఆర్‌డిఎం నాగిరెడ్డి, హౌసింగ్ ఏఈ ఏపీవో నత్త, స్ఫూర్తి, విజయకుమార్, నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పి సాంబశివరావు, సచివాలయ సిబ్బది పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : అవధూత దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ కరకమల సంజాతులు, దత్తపీఠ ఉత్తరాధిపతి శ్రీదత్త విజయానంద తీర్థ స్వామీ సమక్షంలో ఈ నెల 13 ఆదివారం స్థానిక హిందూ కాలేజీ గ్రౌండ్ లో సాయంత్రం 4 గంటలకు సహస్ర గళ సంపూర్ణ భగవత్ గీతా పారాయణ కార్యక్రమం జరుగుతుందని కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా బ్రోచర్ ను విడుదల చేసారు. అనంతరం స్థానిక గణపతి సచ్చిదానంద దత్తాశ్రమంలో విలేఖరుతో మాట్లాడారు. టిటిడీ దర్మచారిని జొన్నలగడ్డ మాధవి, ఎక్జిక్యూటివ్ ట్రస్టీ టి వి సుబ్బారావు, కమిటీ సభ్యులు దైతా శ్రీనివాస శాస్త్రి, కందర్భ శివరామకృష్ణా పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి చల్లపల్లి : చల్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపత సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్నిఅవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ అనుమతులు ఉన్న ఆస్పత్రులలో ఉచితంగానేత్ర వైద్యం ప్రభుత్వంవం ద్వారా అందుతుంద దళారు ల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. నేత్ర వైద్య శిబిరానికి ప్రజల విశేష స్పందన లభించింది. కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 154 మందికి కంటి పరీక్షలు చేశారు. 34 మందిని కంటి ఆపరేషన్ కు ఎంపిక చేయగా 89 మందికి కళ్ళజోళ్ళు అందించారు. మిగిలిన వారికి అవసరమగు మందులు ఇచ్చి పంపించారు. ఏ డి సి సి బ్యాంకు మేనేజర్ నాగరాజకుమారి, పిఎసిఎస్ ఛైర్మన్ పాగోలు సీతారామరావు, కార్యదర్శి తోట కష్ణారావు, డైరెక్టర్లు వేముల ఏడుకొండలు, కొలుసు సుబ్బారావు శిబిరాన్ని నిర్వహణ పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెటింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ కడవకొల్లు నరసింహారావు, మాజేరు పిఎసిఎస్ చైర్ పర్సన్ అర్జ శివశంకర్, చల్లపల్లిజెడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, వక్కలగడ్డ సర్పంచ్ వల్లూరి ఉమా, ప్రముఖ న్యాయవాది ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, నాయకులు వెనిగళ్ళళ జగదీష్, తదితరులు పాల్గొన్నారు



'లంచం ఇచ్చినా, తీసుకున్నా నేరమే'

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అవినీతి వ్యతిరేక అవగాహన వారోత్సవాల కార్యక్రమాన్ని స్థానిక యూనియన్ బ్యాంకులో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్త వెంకట లక్ష్మీ మాట్లాడుతూ సమాజంలో అవినీతిని రూపుమాపేందుకు ప్రభుత్వాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. వివిధ ప్రభుత్వ సేవలు పొందే ప్రజలు ఆయా ఆధికారులకు ఎలాంటి లంచాలు ఇవ్వకూడదని, అధికారులు లంచాలు తీసుకోకూడదని తెలిపారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటారన్నారు. ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు యూనియన్ బ్యాంకులోని ఖాతాదారులకు వివరించారు. అనంతరం లంచం తీసుకోకూడదు, ఇవ్వకూడదు అని అధికారులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ కె.రేవతి, డాక్టర్ వి.మంజువాణి, డాక్టర్ యశ్వంత్ కుమార్, యూనియన్ బ్యాంకు మేనేజర్ పి.రమణ, కె.మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

దాళ్వాకు నీరివ్వాలి : టిడిపి

ప్రజాశక్తి-పెడన : సముద్ర తీరప్రాంతమైన పెడన నియోజక వర్గానికి రెండో పంటకు నీరు ఇవ్వాలని పెడన నియోజకవర్గ ఇన్చార్జ్ కాగిత కష్ణప్రసాద్‌లు వేర్వేరు ప్రకటనల్లో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంతాలైన గూడూరు పెడన బంటుమిల్లి కత్తివెన్ను ప్రాంతాలలో వేరే పంటకు అవకాశం లేదు కనుక దాళ్వా నీరు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాజీ డిప్యూటీ స్పీకర్ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ వర్షాలు సమద్ధిగా వర్షాలు పడి రిజర్వాయర్లో పుష్కలంగా నీరు ఉన్నా ప్రభుత్వానికి రెండో పంటకు నీరు అందించక పోవడం బాధాకరమని పేర్కొన్నారు.తీర ప్రాంతాలలో కొంతమేర చౌవుడు భూములు ఉన్న నేపథ్యంలో రెండో పంటకు తప్ప వేరే పంటలు పండవని కనుక రెండో పంటకు నీరందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.



సాయం అందిస్తున్న వర్ల కుమార్‌రాజా

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-పెదపారుపూడి

మండలంలోని పాములపాడు గ్రామంలో దాసరి అప్పారావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పామర్రు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, చలసాని రమేష్ గారు, కార్యదర్శి మసిముక్కు రాంబాబు మాజీ ఎంపీపీ కాజ విజయలక్ష్మి టీడీపీ సీనియర్ నాయకులు స్వామి స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి ఘంటసాల

కార్తీక శుద్ధ ద్వాదశి సందర్భంగా కొడాలి గ్రామంలోని శ్రీ గంగాపార్వతీ సమేత జగధీశ్వరస్వామి వారి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుమ్మల గాంధీ కుమార్తె-అల్లుడు కిలారు రాధిక - శ్రీరామకష్ణ దంపతులచే మహాన్యాస పారాయణ, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర బిళ్వార్చన, రుద్రహెూమం వంటి శ్రీవిశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ధర్నా



నందిగామలో...



తిరువూరులో...



జగ్గయ్యపేటలో...

ప్రజాశక్తి-నందిగామ : రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల దగ్గర నుండి హెల్త్ అలవేన్స్ తిరిగి చెల్లించాలని విధానాన్ని నిరసిస్తూ శనివారం నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ పెరిగిన ధరలు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితులలో హెల్త్ ఎలివేన్స్ ఇచ్చినటువంటి 6000 రూపాయలు తిరిగి మళ్లీ ప్రభుత్వం జమ చేయమంటాం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. వేతనాలు పెంచాల్సింది పోయి కార్మికుల దగ్గర నుండి జమ చేయమంటూ సరైన విధానం కాదన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు స్కిల్, సెమిస్కేళ్ళు ప్రకారం వేతనాలు ఇవ్వాలని , రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఎలాంటి పోరాటాల కైనా కార్మికుల సిద్ధంగా ఉన్నారని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సైదా ,నరేష్, ప్రసాదు, మాణిక్యం, బేబీ, రాజారావు, శీను, రుత్తుమ్మ తదితరులు పాల్గొన్నారు. **పజాశక్తి-**

జగ్గయ్యపేట: జగ్గయ్యపేటలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాన్ని ఉద్దేశించి సిఐటియు మండల అధ్యక్షులు షేక్ గౌస్ మియా మాట్లాడుతూ పెరిగిన ధరలు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, అలాంటి పరిస్థితులు హెల్త్ ఎలివేన్స్ ఇచ్చినటువంటి 6000 రూపాయలు తిరిగి మళ్లీ ప్రభుత్వం జమ చేయమంటాం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. వేతనాలు పెంచాల్సింది పోయి కార్మికుల దగ్గర నుండి జమ చేయమంటూ సరైనది కాదన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు స్కిల్ సెమిస్కేళ్ళు ప్రకారం వేతనాలు ఇవ్వాలని రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఎలాంటి పోరాటాల కైనా కార్మికుల సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పారా ఎలకమ్మ, కత్తి రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరువూరు : మున్సిపల్ కార్మికుల దగ్గర్నుండే హెల్త్ అలవెన్స్ తిరిగి చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ తిరువూరు నగర పంచాయతీ కార్యా లయం ముందు ఆంధ్రప్రదేశ్ మున్సిప ల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరే షన్(సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికు లు శనివారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అను గుణంగా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాల్సిన పరిస్థితులలో వాటికి తిలో దాకాలు ఇచ్చిన ప్రభుత్వం హెల్త్ అల వెన్స్ మార్చి నుండి జూలై వరకు ఇచ్చి నటువంటి రూ. 30 వేలు తిరిగి మళ్లీ ప్రభుత్వం సిఎఫ్ఎస్ఎంఎస్ కు జమ చేయమనటం చాలా దుర్మార్గమైన చ ర్యన్నారు. వేతనాలు పెంచాల్సింది పో యి కార్మికుల దగ్గర్నుండి తీసుకుని జమచేయటం సరికాదన్నారు. ఈవి ధానాన్ని వెనక్కి తీసుకోకపోతే ఈనెల 20 తర్వాత ఏరోజైనా నిరవధిక సమ్మె కైనా కార్మికులు సిద్ధంగా ఉన్నారని ఆ యన హెచ్చరించారు. ఈకార్యక్రమం లో సిఐటియు సీనియర్ నాయకులు ఎస్వీ.భద్రం, జెట్టి శ్రీనివాసరావు, ఫెడరే షన్ నాయకులు మోదుగు సురేష్, చాపలమడుగు నాగరాజు, పుల్లారావు, మారిపోగు నాగరాజు, తాటి వెంకటే శ్వ రావు, బాబురావు, శీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-నందిగామ


సాయం చేస్తోన ఎమ్మెల్సీ

అనారోగ్యంతో బాధ పడుతున్న నాయి బ్రాహ్మణ సోదరుడు అర్జున్‌రావుకి శనివారం ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. నందిగామ పట్టణంలోని మయూరి థియేటర్ వద్ద గల శ్రీ సాయిబాబా దేవాలయంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం 2 వ వార్డు పరిధిలోని నాయి బ్రాహ్మణ యూనియన్ సభ్యుడు అర్జునరావు అనారోగ్యంతో బాధపడుతుండగా నాయి బ్రాహ్మణ సోదరులతో కలిసి ఆయనను పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ తానురి రాము , కో ఆప్షన్ సభ్యుడు షేక్ జాఫర్ , నాయకులు నల్లమల్ల మురళి , మండల పార్టీ కన్వీనర్ శివ నాగేశ్వరరావు ,స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు అందించాలి : ఉప ఖజానాధికారి

ప్రజాశక్తి-నందిగామ

ప్రభుత్వ రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగులు ఫింఛనుదారులు ప్రతి సంవత్సరం సమర్పించే లైఫ్ సర్టిఫికేట్లు ప్రతి యేట లాఠీ పద్ధతి ద్వారా 2023 జనవరి 1వ తేదిన డిజిటల్ పద్ధతిలో జీవన ప్రమాణ్ పోర్టల్ ద్వారా అందజేయాలని నందిగామ ఉప ఖజనా అదికారి కాకాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫింఛనుదారులు తమ ఆదార్ కార్డు, పెన్షన్ పుస్తకం, పాస్ పుస్తకంతో పాటు తమ మొబైల్ ఓటిపితో తమ దగ్గర లో గల ట్రేజరీ కార్యాలయం లేదా మీ సేవా కేంద్రాలలో సమర్పించాలని కోరారు. ఆదాయపన్ను పరిధిలోని ఫింఛనుదారులు వారి వద్ద సేవింగ్ ఎకౌంట్స్ జిరాక్స్ ఆధారాలతో సహా అందజేయాలని కోరారు.

జల జీవన్‌తో సురక్షిత తాగునీరు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ అడవి రావులపాడు గ్రామంలో "జల జీవన్ మిషన్" ద్వారా వాటర్ లైన్ ఏర్పాటు పనులను డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం ప్రారంభించారు. నందిగామ మండలంలోని అడవి రావులపాడు గ్రామంలో రూ.10 లక్షల అంచనా విలువతో "జల జీవన మిషన్" ద్వారా ఇంటింటికి కుళాయి పథకంలో భాగంగా వాటర్ లైన్ ఏర్పాటు పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఇంటింటికి సురక్షితమైన మంచినీటిని అందించటమే జలజీవన్ మిషన్ లక్ష్యమని , జలజీవన్ మిషన్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కలెక్షన్లు అందిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూరా వెంకట నర్సమ్మ కొండ , నందిగామ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైసిపి ఆకుల హనుమంతరావు (రంగా), మండల పార్టీ కన్వీనర్ శివ నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ వేల్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు .



10న వాహనాలు వేలం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2019, 2020, 2021 సంవత్సరానికి సంబంధించి ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ కేసులలో పట్టుబడ్డ 45 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, ఒక టాటా ఏసీ మొత్తం 50 వాహనాలకు ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు వేలంవేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ బి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. వేలంపాటల్లో పాల్గొనేవారు ధరవత్తు కింద ద్విచక్ర వాహనాలకు 2 వేల రూపాయలు, ఆటో, టాటా ఏసీ లకు 5 వేల రూపాయలు చెల్లించి వేలంపాటలు పాల్గొనాలని, వేలంపాటలో పాడుకున్నవారు వాహనం వేలం రుసువు మొత్తం 18 శాతం జీఎస్టీ టాక్స్ తో మొత్తం వేలంపాట అయిన వెంటనే అదే రోజు చలాన కట్టాలన్నారు. పూర్తి వివరాలు కోసం ఆర్టీవో కార్యాలయం పక్కన గల ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాల కోసం 94409 02461, 95022 58678 లను సంప్రదించాలని కోరారు.

ఫిష్ ఆంధ్ర చేపల మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి-తిరువూరు : తిరువూరు మండలం మునుకుళ్లలో ఫిష్ ఆంధ్ర చేపల మార్కెట్ ను ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మా రుమూడి విక్టర్ ప్రసాద్ శనివారం ప్రా రంభించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి న ఫిష్ ఆంధ్ర హబ్స్ ఎంతో ఉపయోగ కరంగా ఉందని ఆయన అన్నారు. నాడు-నేడు ,జగనన్న విద్య దీవెన, వస తి దీవెన ,అమ్మఒడి లాంటి కార్యక్ర మాలు బహుజనులకు ఎంతో ఉప యోగంగా ఉన్నాయని ప్రసాద్ కొని యాడారు. ఈకార్యక్రమంలో మైలవరం ఎసిపి ప్రసాద్, తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమ్ రాజు, తహశీల్దార్ సురేష్ బాబు, మండల పరిషత్ అభి వద్ధి అధికారి నాగేశ్వరరావు , తిరు వూరు డివిజన్ సోషల్ వెల్ఫేర్ అసి స్టెంట్ అధికారి పద్మాలత, తిరువూరు ఫిషరీస్ అధికారి నాగభద్రరావు, ప్రో గ్రాం కోఆర్డినేటర్ కరుణాకర్, మును కుళ్ల సొసైటీ చైర్మన్ గోపిరెడ్డి, ఎంపీటీసి వెంకటకష్ణ, కార్యదర్శి రంగారావు తది తరులు పాల్గొన్నారు.



డ్రైయినేజీలు అధ్వానం

- దట్టంగా పిచ్చి మొక్కలు

ప్రజాశక్తి -నందిగామ

నందిగామ నగర పంచాయతీ పరిధిలో పలు వార్డులలో డ్రైయినేజిలు పూడికలు తీయకపోవటంతో ఆధ్వాన్నంగా ఉన్నాయి. కాలవలో పిచ్చి మొక్కలు పెరిగి కాలవలో మురుగు నీరు పారుదల లేక ఆధ్వాన్నంగా ఉంది. 11వ వార్డులో సిపిఎం కార్యాలయం పక్కన డ్రైనేజీ పూర్తిగా కూరుకుపోయి పిచ్చి మొక్కలు పెరిగిపోవడం వల్ల మురుగునీరు పారుదల నిలిచిపోయింది. డ్రైనేజీ లో మురుగు నిల్వ ఉండటంవల్ల దుర్గంధ వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ సిబ్బంది ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. అదే విధంగా రామన్నపేట రోడ్డులో ప్రధాన డ్రైయినేజి ఆధ్వాన్నంగా ఉంది. ఈ డ్రైయినేజి లో శుక్రవారం ఒక వ్యక్తి మోటారు బైకుతో దూరిపోవటంతో బురదలో కూరుకుపోవటం జరిగింది. నెహ్రూనగర్ 14వ వార్డులో అంతర్గత డ్రైయినేజిలు పూడికలు తీయకపోవటంతో ఆధ్వాన్నంగా ఉంటున్నాయి. 16వ వార్డులో పలు డ్రైయినేజిలు పూడికలు తీయక పోవటంతో దుర్గంధ వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నందిగామ పట్టణంలో 50 వేలకు పైగా జనభా ఉన్నారు. మున్సిపల్ శానిటరి ఇన్సెపెక్టరు బదిలీ ఆయి మూడు నెలలు దాటినా కొత్త శానిటరి ఇన్సెపెక్టరు రాలేదు. శానిటరి మేస్త్రి ఇన్చార్జి శానోటరి ఇన్సెపెక్టరు ఉన్నా పర్యవేక్షణ కొరవడింది. సచివాలయ శానిటరి కార్యదర్శులు ఎప్పుడు విధులలో ఉంటున్నారో తెలియటం లేదు. శానిటరి మేస్త్రీలు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో ప్రజలకు అర్థం కావటం లేదు. వీరిపై పర్యవేక్షణ అదికారి లేకపోవుట వల్ల ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు.



మున్సిపల్ కమిషనర్ గడప గడపకు కార్యక్రమం లో బిజీగా ఉంటూ శానిటరి కార్యదర్శుల పని విధానం పై సమీక్షలు చేయటం లేదు. డ్రైయినేజిలపై పూడికలు మొక్కుబడిగా సాగుతుంది.మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ పూడికలు తీయాలని , పిచ్చి మొక్కలు తొలగించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. కమిషనర్ జయరామ్ స్పందిస్తూ డ్రైయినేజిలు పూడికలు

హెల్త్ అలవెన్స్‌లను కొనసాగించాలి

మచిలీపట్నం, గుడివాడలో మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు 2020 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్సులను వెంటనే చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.



మచిలీపట్నంలో

శనివారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ వద్ద సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి నాలుగేళు అవుతున్నా పట్టించుకోని పరిస్థితి నెలకొందన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు 2019 ఆగస్టు 15 నుండి పారిశుద్ధ్య కార్మికులకు ఆక్యుపేషనల్ హెల్త్ ఆలవెన్సు రూ.6000 ఇవ్వటాన్ని ప్రారంభించిందన్నారు. ఈ ఏడాది దాన్ని నిలుపుదల చేయటం వల్ల జులై 11 నుంచి 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి ఆక్యుపేషనల్ హెల్త్ సాధించుకున్నామన్నారు. సమ్మె సందర్భంగా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న హెల్త్ అలవెన్స్‌లను పూర్తిస్థాయిలో చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మినహాయించటం సరికాదన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు కరపాటి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు అలవెన్సులు ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కి తీసుకోవడం దుర్మార్గమన్నారు. అనంతరం కమిషనర్ చంద్రయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు లింగం పిలిఫ్, ఈశ్వరరావు, కరపాటి స్వామి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు మచిలీపట్నం అధ్యక్షులు సిహెచ్ బుల్లెమ్మ, సహాయ కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, బి.సుబ్బారావు, రాజశేఖర్, సంగంరెడ్డి కోటేశ్వరరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం

ప్రజాశక్తి-గుడివాడ

మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు హెల్త్ అలవెన్స్ విషయంలో రాష్ట్రప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవటాన్ని నిరశిస్తూ మున్సిపల్ వర్కర్స్ సొసైటీ ఆధ్వర్యంలో కార్మికులు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ఎన్నో పోరాటాలు చేయగా మున్సిపల్ వర్కర్లకు మెడికల్ అలవెన్స్‌గా రూ.6000 ఇచ్చారన్నారు. మళ్లీ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవటం దారుణమని ఖండించారు. ఈ మేరకు ట్రెజరీలకు రాష్ట్రప్రభుత్వం లేఖలు రాయటం దుర్మార్గమని ఖండించారు. ట్రెజరీ కార్యాలయాలకు ఇచ్చిన లేఖలను వెనక్కితీసుకోవాలని సిఐటియు నాయకులు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ యూనియన్ నాయకులు డి. సత్యనారాయణ, ఎ.వి.ఎన్.రావు, వి.త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.



గుడివాడలో

10 నుంచి క్రీడా సంబరాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల్లో క్రీడా సంబరాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. ఈ మేరకు క్రీడా సంబరాలు సంబంధించిన వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించారు. జగనన్న క్రీడా సంబరాల పేరుతో సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గంలో ఈ నెల 10 నుంచి 15వ తేదీ వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తేడా మైదానంలో ఆటల పోటీలకు సంబంధించిన క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈనెల 10న వాలీబాల్, షటిల్ బ్యాడ్మెంటన్ పోటీలలో క్రీడాకారుల ఎంపిక ఉదయం 9 గంటలకు జరుగుతుందని పేర్కొన్నారు. కబడ్డీ పోటీలు ఈనెల 11వ తేదీ ఉదయం 9 గంటలకు బాలికలు ఉన్నత పాఠశాలలో క్రికెట్ పోటీలు, 15న ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు చెప్పారు. 17 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉన్న బాల బాలికలు పాల్గొనవచ్చునని తెలిపారు. ఇతర వివరాలకు చల్లపల్లి సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కోసూరు పూర్ణచంద్రరావు, చరవాణి : 9949297623లో సంప్రదించాలని కోరారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు కోరారు.



క్రీడా పోస్టర్లను ఆవిష్కరిస్తున్న శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

గన్నవరం : రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియో రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచటం పట్ల కృతజ్ఞత తెలియజేస్తూ కేసరపల్లి కల్లుగీత కార్మికులు పలగాని రంగారావు, పలగాని బాలగంగాధర్, జంపాని శ్రీను, జంపాని వెంకన్న, జంపాని భాస్కరరావు, మరీదు కొండలు, వంగల నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో సిఎం జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ ముఖ్యఅతిథిగా, కేసరపల్లి ఎంపీటీసీ శొంఠి కిషోర్ బాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. గౌడ సంఘం నాయకులు బెజవాడ చంద్రశేఖర్, పామర్తి శోభనాద్రి, మరీదు రామాంజనేయులు, కోసూరి సోమయ్య, రాజులపాటి ప్రతాప్, చలపాటి దిలీప్, చలపాటి శ్రీను, రాజులపాటి శివాజీ, మల్లవల్లి శివ, శొంఠి రవి పాల్గొన్నారు.



జనసేన నిరసన

మోపిదేవి : తాడేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇప్పటం ప్రాంతంలో జాతీయ నాయకుల విగ్రహాల కూల్చివేతకు నిరసనగా మోపిదేవిలో జనసేన పార్టీ నాయకులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు పోషడపురత్న గోపాల్ ఆధ్వర్యంలో మోపిదేవి దేవస్థానం పార్కింగ్ వద్ద నుండి గ్రామ కూడలి మీదుగా ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా వెళ్లారు. ఆర్యవైశ్య మండపంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్వంసం,విద్వేషం, విద్రోహం వంటి లక్షణాలతో ఇళ్ళను కూల్చి వేసిన ప్రభుత్వం కూలిపోక తప్పబోదన్నారు. పెదకళ్ళేపల్లి జనసేన పార్టీ నాయకులు అర్జా కృష్ణకాంత్ రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ తీరును ఖండించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాదర్ల లూలాక్షుడు, కూరేటి జగన్, యర్రంశెట్టి సునీల్, చందన సుబ్బారావు, కామిశెట్టి శ్రీనివాసరావు, రేపల్లె సీతారామాంజనేయులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసిపి పాలన అవినీతిమయం : వర్ల

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ పాలన పూర్తిగా అవినీతిమయమని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమారరాజా అన్నారు. పమిడిముక్కల మండలం అగినపర్రులో టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయన్నారు. వైసిపి పాలనలో సంక్షేమ పథకాలు అర్హులకు అందటం లేదన్నారు. నానాటికీ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందన్నారు. పమిడిముక్కల మండలంలోని మేడూరు, లంకపల్లి ప్రాంతాల్లో రమదారులు అధ్వానంగా తయారయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పమిడిముక్కల మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, పాటూరు వెంకట వెంకటసుబ్బయ్య, కుమ్మర రామారావు, ఐలా వినోద్, ఐలా భాగయ్య, వీరంకి శీను, కొల్లూరు బాబ్జీ, లింగమనేని రామారావు, లక్ష్మీ, సామ్రాజ్యం, లక్ష్మీ దుర్గ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి : జడ్జి



గన్నవరం : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా కేసరపల్లి వికెఆర్ కళాశాలలో మండల లీగల్ సర్వీస్ అథార్టీ వారు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు అమర్తల సోమేశ్వర రావు అధ్యక్షత వహించారు. గన్నవరం సబ్ జడ్జి కె.జయలక్ష్మి ముఖ్య అతిథిగా మాట్లాడారు. చట్టం కల్పిస్తున్న రక్షణ, హక్కుల గురించి వివరించారు. విద్యార్థులకు ఎన్‌డిపి ఎస్ యాక్ట్, పోస్కో చట్టం, యాంటీ రాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ర్యాగింగ్‌కి దూరంగా ఉండాలన్నారు. గన్నవరం సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ ర్యాగింగ్ పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు వై.ఆర్.శారద, సెక్రటరీ రామకూరి ప్రకాశరావు, న్యాయవాదులు శొంఠి వీరబాబు, కొడాలి వరప్రసాద్, గన్నవరం తహశీల్దార్ వై.నరసింహారావు, గన్నవరం సిఐ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాసరావు, వి కే ఆర్. కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విద్యార్థులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దాళ్వాకు సాగునీరివ్వాల్సిందే : బూరగడ్డ

కలక్టరేట్ (కృష్ణా) : ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరున్నా రెండో పంటకు నీరు ఇవ్వలేమంటూ చెప్పడం రైతుల పట్ల వైసిపి ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి ఏమిటో అర్థం అవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ విమర్శించారు. శనివారం మచిలీపట్నంలోని తన కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెడన నియోజకవర్గంలోని కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన మండలాలు, బందరు నియోజకవర్గంలోని బందరు మండలంలో కొన్ని ప్రాంతాల్లో రెండో పంటగా దాళ్వా మినహా వేరే పంటలు పండబోవన్నారు. ఈ ప్రాంతంలో కొంత మేర చౌడు భూములు కేవలం దాళ్వాకి మాత్రమే అనుకూలమన్నారు. టిడిపి పార్లమెంట్ ప్రచార కార్యదర్శి పి.వి.ఫణి కుమార్ పాల్గొన్నారు.

చంద్రబాబుపై దాడి యత్నంపై టిడిపి నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై నందిగామలో రాళ్ల దాడిని ఖండిస్తూ ఆ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అవనిగడ్డ గాంధీ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు. టీఎన్ఎస్ఎఫ్, తెలుగు మహిళ, తెలుగు యువతల నేతత్వంలో మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల వద్ద ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసిపి పాలన అత్యంత అప్రజాస్వామికంగా ఉందన్నారు. నిలదీసే వారిపై నియంతృత్వం ప్రయోగించటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, తలసిల స్వర్ణలత, నిమ్మగడ్డ సత్యసాయి, మాచవరపు ఆదినారాయణ, బండే కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, దివి యుగంధరి, యాసం చిట్టిబాబు, రావి రత్నగిరి, బండే రాఘవ, ఘంటసాల రాజమోహనరావు, మద్దూరి కాంతారావు, బచ్చు రఘునాథ్, షేక్ బాబావాలి, బర్మా శ్రీనివాసరావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, లుక్కా శ్రీనివాసరావు, దాసినేని శ్రీనివాసరావు, కోట సాయి, కొల్లూరి ఇమ్మానియేల్, రేపల్లె అంకినీడు తదితరులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి, అనుబంధ సంఘాల నాయకులు

మొదటిపేజీ తరువాయి

ముమ్మర దర్యాప్తు

న్యాయ సలహా కోసం ఉన్నతాధికారులకు పంపామని తెలిపారు. టిడిపి నేతల ఫిర్యాదులో పేర్కొన్న కిషోర్, కార్తీక్ పాత్ర ఉందా లేదా అన్న విషయాన్ని తాము చెప్పలేమని పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు ఈ కేసు విచారణలో 20 బృందాలు నిమగ్నమయ్యాయని పేర్కొన్నారు. నందిగామ సిఐ కె.సతీష్ మాట్లాడుతూ నిందితులను పట్టుకోవటానికి కృషి చేస్తున్నామని తెలిపారు.



స్నానఘాట్ల భద్రత కట్టుదిట్టం : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా భవానిఘాట్, దుర్గ ఘాట్, పున్నమి ఘాట్ తదితర ప్రాంతాల్లో శనివారం పర్యటించి ఆయా ప్రాంతాల్లో యాత్రికులకు అందుబాటులో ఉంచిన వసతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగితెలుసుకొని పలు సూచనలు చేశారు. సోమవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా వచ్చే భక్తులకు జల్లు స్నానల వద్ద ఏవిధమైన ఇబ్బందులు కలుగుకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఘాట్లలో మెరుగైన పారిశుధ్య పరిస్థితులను నెలకొల్పి ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఘాట్‌ల వద్ద భక్తులను నది లోపలకి వెళ్ళకుండా నది లోపల ఏర్పాటు చేసిన ఇనుప మెస్‌లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పర్యటనలో పోలీసు సిబ్బంది, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర్ రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పి.రత్నావళి, ఎగ్గిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ మూర్తి, హెల్త్ ఆఫీసర్లు, డా.సురేష్ బాబు, డా.ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు.

గొల్లపూడి మార్కెట్లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ రూరల్ గొల్లపూడిలోని గాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో శనివారం జిఎస్‌టి అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే తనిఖీలు జాయింట్ కమిషనర్ పర్యవేక్షణలో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. తనిఖీల విషయాలను మాత్రం అధికారులు గోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం. అయితే కాంప్లెక్స్‌లోని పప్పులు మార్కెట్లో నంబూరు సాంబశివరావుకి చెందిన సుమారుగా పది షాపులపై జిఎస్టి అధికారులు దాడులు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఐదు సంవత్సరాల రికార్డులను సంబంధిత అధికారులు పరిశీలిస్తున్నారు. జిఎస్టి కట్టకుండా వ్యాపారం నిర్వహిస్తున్నారన్న కోణంలో తనిఖీలు చేస్తున్నట్లు సమాచారం.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి : విద్యాసాగర్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: పెన్షనర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దష్టి సారించాలని వెంటనే వాటిని పరిష్కరించవలసిన అవసరం ఉందని జిల్లా జేఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్ తెలిపారు. స్థానిక గాంధీ నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాసాగర్ మాట్లాడుతూ పెన్షనర్లకు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయని, పెండింగ్‌లో ఉన్న ఐదు డిఎ ఏరియర్స్ చెల్లింపులు, పిఆర్సి బకాయిల చెల్లింపు, రెండు విడుదల చేయవలసిన డిఎ లకు ఉత్తర్వులు తదితర అంశాలన్నీ అపరిస్కృతంగా ఉన్నాయని రాష్ట్ర నాయకత్వం ద్వారా ఈ విషయాలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకుని వెళు ్తన్నామని తెలిపారు. ఎప్పుడూ లేనివిధంగా పెన్షనర్లకు సకాలంలో పెన్షన్ ఉండటం లేదని వద్ధాప్యంలో ఉండి పెన్షన్ మీద ఆధారపడే పెన్షనర్లకు ఒకటవ తారీఖున పెన్షన్ పడేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం దష్టి సారించాలని కోరారు. పెన్షనర్లకు సంబంధించిన ఏ సమస్యలైనా జిల్లా జేఏసీ దష్టికి తీసుకురావాలని వాటన్నిటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని పెన్షనర్స్ సంగం పెన్షనర్లకు సంబంధించిన బాగోగులు మరియు వైద్య సేవలు తదితర అంశాల మీద దష్టి సారించడం సంతోషకరమైన విషయమని పెన్షనర్లు అందరూ ఎప్పుడు లాగానే జేఏసీ మరియు ఎన్జీవో సంఘం ఇచ్చే ప్రతి పిలుపుకు స్పందించాలని ఐకమత్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు దాల్ నాయుడు, జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రావు, సలహాదారు జి.నారాయణరావు, పెన్షనర్స్ నాయకులు బిసి మహానంది నాగేశ్వరరావు, రవీంద్ర, విశ్వనాథ్, ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెఎసి చైర్మన్ విద్యాసాగర్

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-విజయవాడ: స్పందన ఆర్జీలను అధికారులు పూర్తిగా పరిశీలించి పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ యస్ డిల్లీరావు అన్నారు. స్పందనలో పునరావృతమవుతున్న ఆర్జీలకు సంబంధిత ఆర్జీదారులు, అధికారులతో శనివారం కలెక్టర్ డిల్లీరావు నగరంలోని ఆయన కార్యాలయం నుండి గూగుల్ కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ పునరావృతమవుతున్న (రీఓపెన్) స్పందన ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. స్పందన ఆర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, పునరావృతం కాకుండా ఆర్జీదారుడు సంతృప్తి చేందేలా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా స్పందనలో పునరావృతమవుతున్న (రీ ఓపెన్) 5 ఆర్జీలకు సంబంధించి సమస్యలను ఆర్జీదారులు, అధికారులతో ముఖాముఖీ ద్వారా పరిష్కారం చూపారు.



నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ: నగరపాలక సంస్థ ఆల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా దారా రాంబాబు (జూనియర్ అసిస్టెంట్), కార్యదర్శిగా ఎస్‌విఎస్ చలం (జూనియర్ అసిస్టెంట్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా టిఎస్ఎస్ శర్మ (జూనియర్ అసిస్టెంట్), ఉపాధ్యక్షులుగా కొప్పుల వెంకటరత్నం (రికార్డు అసిస్టెంట్), సహాయ కార్యదర్శిగా టి ప్రతాప్‌కుమార్ (జూనియర్ అసిస్టెంట్), ఎం ఆశా జ్యోతి (ఆప్కాస్) ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎన్ వెంకటేశ్వరరావు, టి అరుణ, జి సత్యనారాయణ, జె వాసు, వి గోపాల్‌కృష్ణ, సిహెచ్ నాగరాజు, బి రాజేంద్ర చేతన్, బి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల సమస్యలపై తమ సంఘం పని చేస్తుందన్నారు. ఏవైనా ఉద్యోగులకు ఇబ్బందులున్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అధికారులను సంప్రదిస్తూ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు చట్టబద్ధంగా పరిష్కరించడానికి తమ సంఘం రాజీలేకుండా పని చేస్తుందన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల నుంచి వస్తున్న విన్నపాల నేపథ్యంలో కృష్ణలంక 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి సూచనల మేరకు విద్యుత్‌శాఖ అధికారులు పలు అభివృద్ధి పనులు చేశారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మూడు 160 కెవిలు ఒడోర్ టైప్ ట్రాన్స్‌ఫారమ్‌లు ఏర్పాటు చేశారు. వీటితో పాటు 26 షార్ట్ పోల్‌లు, దెబ్బతిన్న పోల్స్ స్థానంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఇఇ బివి సుధాకర్, డిఇ పి శ్రీధర్, ఎఇ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఇంకా ఏవైనా విద్యుత్ సమస్యలున్నట్లయితే తమ దృష్టికి తీసుకొచ్చినట్లయితే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న విద్యుత్ పోల్స్, లైటింగ్, విద్యుత్ లైన్లు తదితర సమస్యలను పరిష్కరించడానికి విద్యుత్ అధికారులు దృష్టి సారించాలని కార్పొరేటర్ కొండారెడ్డి కోరారు.

దుర్గమ్మ హుండీల ఆదాయం రూ.2.42 కోట్లు

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం మహామండపం ఆరవ అంతస్తులో శనివారం అమ్మవారి హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. 16 రోజులకు సంబంధించి 44 హుండీలను లెక్కించగా నగదు రూ.2,42,00,124, బంగారం 640 గ్రాములు, వెండి 4.695 కిలోలు యాత్రికులు సమర్పించారు. ఆన్‌లైన్ ఈ హుండీ ద్వారా రూ.35,487 విరాళాంగా యాత్రికులు చెల్లించినట్లు ఇఒ భ్రమరాంబ తెలిపారు.

దస్తావేజులు పోయినవి

పరిశె భారతి, భర్త పరిశె వీర రాఘవయ్య(లేటు), దేవినగర్, 4వలైన్, జి.వి.ఆర్.నగర్, ఎస్.ఎస్.టవర్స్, డోర్.నెం.21-10/2-257/4-29/1, (ఆధార్ నెం. 839461819218)

మా తల్లిగారైన చిట్టిబొమ్మ గంగాచలం(లేటు) భర్త చిట్టిబొమ్మ వెంకయ్య(లేటు) స్వగ్రామం రెడ్డిపాలెం, గుడ్లవల్లేరు మండలంలో మా తల్లిగారికి 36సెంట్ల వ్యవసాయ భూమి వున్నది. దానికి సంబంధించిన ఒరిజినల్ రిజిష్టర్డు పట్టా నెం.947, సర్వే నెం. 369/3లు మేము ఇల్లు మరమ్మత్తులు చేయించుకొనుచుండగా అవి కనబడలేదు. వెతకిననూ ఫలితం లేదు. కావున ఆ దస్తావేజులు ఎవ్వరికైననూ దొరికిననూ వారికి ఎటువంటి హక్కులు వుండజాలవు. కావున పైన తెలిపిన దస్తావేజులపై కోర్టుకేసులు గాని, తగాదాయిలు గాని, బ్యాంకులోనుకు సంబంధించిన ఋణహామీలు గాని లేవని తెలియజేయడమైనది.

ఇట్లు
పరిశె భారతి
సెల్:9866510390

NOTICE

BEFORE THE HON'BLE DIST. CONSUMER DISPUTES REDRESSAL COMMISSION ::GUNTUR

C.C. No.172/2022

Between:-
Akaanksh Pemmaraju ...Complainant
and
Ramakrishna Housing Pvt. Ltd., Rep. by CEO & Authorized Signatory & Others ...Opp. Parties
To:
OPP.No-1: Ramakrishna Housing Pvt. Ltd., Rep. by CEO & Authorized Signatory Modugula Prasad Reddy.
OPP.No-2: Mr. K.V.P. Anjani Kumar, S/o. Narayana Rao, The MD of Ramakrishna Housing Pvt. Ltd.
OPP.No-3: Lakshmi Rajyam Kokku, Director of Ramakrishna Housing Pvt. Ltd.
OPP.No-4:Lakshmi Narayana Gajula, Director of Ramakrishna Housing Pvt. Ltd.
OPP.No-5:Modugula Prasad Reddy, CEO of Ramakrishna Housing Pvt. Ltd. All are O/o.Door No.54-15-20 Srinagar Colony, Ring Road, Vijayawada, A.P.- 520008.

పైనెంబరు సి.సిలో 1 నుండి 5 ఆపోజిట్ పార్టీలు అయిన మీకు గౌరవ కమీషన్‌వారి ద్వారా నోటీసులు పంపించిననూ మీరు తీసికొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ గౌరవ కమీషన్‌వారు Substituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియజేయమని ఐ.ఏ.నెం.252/2022లో ఆర్డరు వేయగా సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది.09-11-2022**న **ఉ॥గం॥10-30ని॥**లకు పైతెలిపిన గౌరవ కమీషన్‌వారి ఎదుట మీరు స్వయముగాగాని, మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనియెడల మీపరోక్ష మందు విచారించి తీర్మానించ బడునని తెలియపరచడమైనది.

(శ్రీయుత కమీషన్‌వారు ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :09-11-2022

KASARAM PADMAJA
Advocate for Complainant
Amaravathi Road, Guntur .Cell: 9703664870

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore

(Application for reference of a Dispute)

Dispute No. 71 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India. Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City., Rep.by its Legal Officer, **Shaik Magbul Basha,** Being authorized person ... Disputant.

Versus

1. Mr. **T. Ganesh Babu** and 2 Others ... Opponents.

Notice

To,
Opp-1. Mr. **Thammina Ganesh Babu,** S/o **Mohan Rao,** Occ: Business, R/o D.No: 11-6-20, Geetha Mandiram Street, Jenda Chettu Center, Vijayawada.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే11-11-2022ది**కి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరువారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది.లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సయ్యద్ సిరాజుద్దీన్, బి.ఎస్‌సి., బి.ఎల్.,
కె.నవకోటి, బి.కాం., ఎల్.ఎల్.బి,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం.20/2019 ఇన్ ఓ.యస్.నెం.706/2010

బిట్వీన్
వేమూరి వెంకట రమణమ్మ భర్త(లేటు) వెంకటేశ్వరరావు, హిందువు, వయస్సు 80 సం॥లు, గురునానక్ కాలనీ, విజయవాడ, ప్రస్తుతం ఘంటసాల గ్రామం, ఘంటసాల మండలం, కృష్ణాజిల్లా. ...డి.హెచ్.ఆర్

మరియు

వేమూరి రామగోపాల్, తండ్రి(లేటు) నాంచారయ్య, హిందువు, వయస్సు 53 సం॥లు, డోర్ నెం. 33-16-30/ఏ, రామనాథం స్ట్రీట్, కస్తూరిబాయిపేట, విజయవాడ. ...జె.డి.ఆర్

ఈ దిగువ పేర్కొన్న ఇ.పి షెడ్యూలు దాఖలా స్థిరాస్థి అయిన వ్యవసాయ మెట్ట భూమిలో ని ఉత్తరం భాగం ఎసి 0.50 సెంట్లు పై కోర్టు వారి యెదుట ది.25-11-2022వ తేదీన ఉదయం గం10-30ని. లగాయతు వేలంజరుపబడును. కావున కావలసిన వారు సదరు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.

ఇ.పి షెడ్యూలు

కృష్ణాజిల్లా మొవ్వ సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాక, ఘంటసాల మండలం, ఘంటసాల గ్రామంలోని పై జె.డి.ఆర్ యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో ఉండి పై నెంబరు దావాలో డిక్రీ బాకీ క్రింద వేలం కావలసిన స్థిరాస్థి వివరము-రీ.సర్వే నెంబరు 548/1లోని ఈ క్రింది హద్దుల మధ్యస్తమయి ఉన్న ఎ.0.75 సెంట్లు భూమికి హద్దులు:- తూర్పు : ఈర్ల వేంకటేశ్వరరావు భూమి, దక్షిణం:రీ.సర్వే నెంబరు 548/1 లోని మిగిలిన భూమి, పడమర: వేమూరి వెంకటకృష్ణయ్య గారి భూమి, ఉత్తరం: ఐ.టి.ఐ కాలేజి.

పై హద్దుల మధ్యస్తమున సదరు ఎ. 0.75 సెంట్లు భూమిలోని ఉత్తరం భాగం ఎసి 0.50 సెంట్లు వేలం కావలసియున్నది.

డి.హెచ్.ఆర్ విలువ రూ.1,66,666/-
ఎస్.ఆర్.ఒ మార్కెట్ విలువ రూ.6,00,000/-
అమీనా విలువ రూ. 2,42,422/-
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

అవనిగడ్డ.
ది.06-11-2022.

ఇట్లు
వీరమాచనేని శ్రీహరి,బి.ఎ, బి.ఎల్.,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
అవనిగడ్డ-521121

నవరత్నాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి : సారథి

ప్రజాశక్తి-ఉయ్యూరు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరి పేద వారి సమస్యలకు కొంతమేర పరిష్కారం లభించి సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే కేపీ సారథి అన్నారు. నవరత్నాల పథకాన్ని నవద్రోహాలని చంద్రబాబు చిత్రీకరించారని ఆరోపిస్తూ పెదఓగిరాలలో శనివారం విలేకరుల సమావేశంలో ఖండించారు. నవరత్నాలను నవద్రోహాలుగా అని మరోపక్క తాను అధికారంలోకి వస్తే నవరత్నాలను కొనసాగిస్తానని అనడం ఆయన మానసిక స్థితికి నిదర్శనమన్నారు. రైతులకు చంద్రబాబు నాయుడు చేసిందేమీలేదన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వచ్చాక గతంలో ఎప్పుడూ లేని విధంగా అన్ని పంటలకు మద్దతు ధర లభిస్తోందన్నారు. పెదఓగిరాలలో రూ.23 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు చేశామన్నారు. కష్ణా, గుంటూరు జిల్లాల్లో గ్రీన్ జోన్లుగా చేసి రైతుల నోట్లో చంద్రబాబు మట్టికొట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికి టీడీపీ ప్రయత్నిస్తోందన్నారు. కంకిపాడు జడ్పీటీసీ బాకీబాబు, రాజులపాటి రామచంద్రరావు, గ్రామ సర్పంచ్ త్రిపురం లక్ష్మి, ఎంపీటీసీ నాగిరెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.

అన్నదానం

పెడన : పట్టణ పరిధిలోని తోటమూల శ్యామలానగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించామని ఆ దేవాలయం చైర్మన్ పడవల గౌరీపతి ఒక ప్రకటనలో తెలిపారు.

టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సగీర్

ప్రజాశక్తి-ఉయ్యూరు

తెలుగుదేశంపార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉయ్యూరుకు చెందిన అబ్దుల్ సగీర్ నియమితులయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటూ మెరుగైన సేవలందింస్తున్న సగీర్‌ను మైనారిటీ



అచ్చెన్నాయుడును కలిసిన సగీర్ తదితరులు

సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సగీర్ మాట్లాడుతూ నమ్మకంతో తనకు పదవి ఇచ్చిన పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, కార్యదర్శి లోకేశ్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పదవి వచ్చేందుకు కృషి చేసిన పెడన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బోడే ప్రసాద్, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్, పార్టీ నాయకులు నజీర్, అజ్మతుల్లాకు కతజ్ఞతలు తెలిపారు. సగీర్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తూ అభినందనలు తెలిపారు.

విజిలెన్స్ అవగాహనా ర్యాలీ

హనుమాన్ జంక్షన్ : అవినీతిని అరికట్టేందుకు సమైక్యత భావం పెంచేందుకు ప్రజల భాగస్వామ్యం కూడా



అవసరమని యూనియన్ బ్యాంక్ మేనేజర్ సుబ్రహ్మణ్యం అన్నారు. హనుమాన్ జంక్షన్‌లో విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాలతో ప్రజల్లో అవగాహన పెంచేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. బ్యాంక్ ఉద్యోగులు, ఖాతాదారులు కలిసి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు. డిప్యూటీ మేనేజర్ దీప్తి, ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్ సుభాష్, కృష్ణ, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

పందుల స్వైర విహారం..దోమలతో ఇక్కట్లు...

గన్నవరం ఎంఎల్ఎ వంశీ దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు

ప్రజాశక్తి-గన్నవరం

నవరత్న పథకాలు సరే.. ఎక్కడ చూసినా డ్రైనేజీ నిలిచిపోతుందని, పందులు స్వైర విహారం చేస్తున్నాయని, దోమలతో రోగాల భారిన పడి



సమస్యలు తెలుసుకుంటున్న డాక్టర్ వల్లభనేని వంశీమోహన్

ఆసుపత్రి పాలవుతున్నానని ముస్లింపేట వాసులు ఎమ్మెల్యే వంశీ దష్టికి సమస్యలు తీసుకొచ్చారు. వీధిలైట్లు వెలగకపోవడంతో చీకట్లో ఉంటున్నామని మహిళలు వాపోయారు. శనివారం గన్నవరం పట్టణంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే వంశీ ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహంగా సాగింది. వందలాదిమంది ఆయన వెంట నడిచారు. గడపగడపకు మహిళలు స్వాగతం పలికి ఆప్యాయంగా పలకరించారు. అయ్యా నువ్వు ఉండగా మాకు ఏ రకమైన ఇబ్బంది ఉండదని వృద్ధులు చెప్పడం కనిపించింది. ఆపదలో ఉన్న వారిని గుర్తించి ఆర్థికంగా సాయం అందించారు వంశీ. నేను ఉన్నంతవరకు ప్రజలకు ఏ కష్టం రానీయకుండా చూసుకుంటానని వంశీ భరోసా ఇచ్చారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ.కోటి నిధులు రాబట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీధిలైట్ల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకుంటే ఇబ్బంది పడతారని హెచ్చరించారు. గన్నవరంలోని సచివాలయం 1లో డాక్టర్ వల్లభనేని వంశీకి ముస్లింపేటలో వంశీ యూత్ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వంశీ గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. గడపగడపకు తిరుగుతున్న వంశీకి స్థానికుల నుండి మంచి స్పందన లభించింది. ఈకార్యక్రమంలో గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, జడ్పిటిసి ఏఈ రాణి, కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, కేసరపల్లి సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక, ఎంపీపీ అనగాని రవి, నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు,వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పవన్‌కుమార్ కుటుంబానికి సింహాద్రి పరామర్శ

ప్రజాశక్తి-మోపిదేవి

మండల పరిధిలోని కోసూరి వారి పాలెం గ్రామం హరిజన వాడ కు చెందిన దాసి క్రిష్ణ కుమారుడు పవన్ కుమార్ 36 ఇటీ వల కొద్ది రోజుల క్రితం గుండె పోటు తో మరణించారు. పవన్



కుమార్ కుటుంబ సభ్యులను అవనిగడ్డ నియోజకవర్గం శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు శని వారం పరామర్శించారు. ఆయనవెంట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,కడవకొల్లు నరసింహారావు, స్థానిక ఎం.పి.టి.సి సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు. పార్టీ నాయకులు లింగం జగదీష్ కుమార్, కోసూరు శివ నాగ మల్లేశ్వరరావు, గ్రామ కన్వీనర్ గరికపాటి రేణుకయ్య, చింతా లంకేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తండ్రి దాసి కృష్ణ, సోదరుడు దాసి ప్రవీణ్ కుమార్, గ్రామస్తులు దాసి శ్రీనివాసరావు, యండ్రపాటి ఆదినారాయణ, యండ్రపాటి పోతురాజు, ఎం.దేవసహాయం, గ్రామస్తులు పాల్గొన్నారు.

పశువులకు ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ వల్లవభనేని రామకృష్ణ సహకారంతో వడ్లమన్నాడు గ్రామంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 107 పశువులకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. పశువుల యజమానులకు ఒక మినరల్ మిక్చర్ ప్యాకెట్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లైన్ ఎ.సుధాకర్ రెడ్డి, జిల్లా పశు గణాభివృద్ధి అధికారి కె.చంద్రశేఖర్, పశు సంచాలకులు పి.రత్నం, డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ హనుమంతరావు, 12 మంది వైద్య సిబ్బంది, గుడ్లవలేరు లయన్స్ క్లబ్ ప్రతినిధులు పెన్నేరు ప్రభాకరరావు, వి.సుబ్బారావుచౌదరి, ఇ.ఉమామహేశ్వరరావు, డి.రామకృష్ణ, శ్రీరామమూర్తి, వి.బాపయ్య, విజయ్‌బాబు, విశ్వం తదితరులు పాల్గొన్నారు.



పశువులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

క్రీడాకారులకు ఉన్నత భవిష్యత్తు

ప్రజాశక్తి-గన్నవరం

చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తేనే ఉన్నత భవిష్యత్తు ఉంటుందని



హెచ్ఎం రవీంద్ర భవాని అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కాగా శనివారం వారి అభినందన కార్యక్రమం పాఠశాలలో జరిగింది. హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులను విజయపథంలో నిలిచేలా శిక్షణనిచ్చి శతసంవత్సరాలు నిండిన పాఠశాల చరిత్రపుటలో మరో మైలురాయి నిలిపిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు చంద్రశేఖర్, దనాల నాగరాజులను అభినందించారు.

'విజయానంద'లో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-పెడన

పట్టణంలోని విజయానంద జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు గూడూరురోడ్డు లోని బ్రహ్మపురంలోని దేవాంగ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ మానసిక వైద్యుడు బి.ప్రభు రామ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జీవితంలో కెరియర్ ప్రణాళిక



మాట్లాడుతున్న బి.ప్రభురామ్

స్పష్టంగా ఉండాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక వేత్త మన్నేపల్లి అప్పారావు మాట్లాడుతూ యువత తాము అనుకున్న లక్ష్యాలను సాధించిన తరువాత సామాజిక సేవలో భాగం కావాలని విజ్ఞప్తి చేశారు. విజయానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.మధుసూదనరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వేదికపై విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తొలుత యోగా ఆసనాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విజయానంద విద్యాసంస్థల చైర్మన్ పిచ్చుక కోటేశ్వర్రావు,విజయానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎ.నాగమల్లేశ్వరరావు, డైరక్టర్ ఉమ్మిటి విద్యాధర్, విశ్వభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎ.గౌరీ ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

క్రీడా సంబరాలను విజయవంతం చేయండి

గన్నవరం : ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న జగనన్న క్రీడాసంబరాలను విజయవంతం చేయాలని గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన గన్నవరంలో



క్రీడాసంబరాల బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకే ఈ క్రీడా సంబ రాలను నిర్వహిస్తున్నామన్నారు. 175 నియోజకవర్గాల్లో జరగనున్న క్రీడల్లో గన్నవరం క్రీడాకారులు మేటిగా నిలవాలని అందుకు తగువిధంగా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకా రులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. కృష్ణాజిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ క్రీడాసంబరాల్లో విజేతలకు రూ.50 లక్షల నగదు బహుమతిని అందచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎంపిపి అనగాని రవి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎం డి. గౌసాని, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, జిల్లా ఖో ఖో సంఘ కార్యదర్శి మడకా ప్రసాద్, గన్నవరం నియోజకవర్గ క్రీడానిర్వాహణా భాధ్యులు దాసరి శ్రీ హర్ష్, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ శిక్షకురాలు వరలక్ష్మి, వ్యాయామోపాధ్యాయులు చంద్రశేఖర్, దనాల నాగరాజు, కె.వి.రామారావు, రాంబాబు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు



శేరీదగ్గుమిల్లి మాజీ సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకులు పళ్లెం బాలకృష్ణారావు (62) ఆయన స్వగ్రామమైన తాడిచర్లలో శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. ఆయన మృతి పట్ల తాడిచర్ల, దగ్గు మిల్లి గ్రామాల్లో విషాధ చాయలు అలముకున్నాయి. బాలకృష్ణారావు 2006 నుంచి 2011 వరకు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే కాక 30 సంవత్సరాల పాటు నిరుపేద కుటుంబాల వారికి పక్కా గృహాల నిర్మాణంలో ఆయన సొంత ఆర్థిక సహాయం కూడా అందించి పూర్తి చేశారు. ఆయన భౌతికంగా దూరమైనప్పటికీ ఆ గ్రామాల ప్రజల హదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయి ఉంటారని పలువురు వక్తలు నివాళులర్పించారు. శనివారం ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించారు. వైసిపి నాయకులు అభిమానులు, గ్రామస్తులు సందర్శించి నివాళులర్పించారు.

ఆరోగ్యశ్రీ అమలు లోపభూయిష్టం

వీక్షణం

"పేద వాడికి కూడా పెద్ద వైద్యం అందుబాటులోకి తీసురావాలన్న తపనతో ఇప్పటికే వైద్య రంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన జగనన్న ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వైద్య సేవల్లో వేస్తున్న మరో ముందడుగు" అంటూ డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పరిధిలో కొత్తగా మరో 809 వైద్య చికిత్సలను చేర్చే కార్యక్రమానికి అక్టోబర్ 28వ తేదీన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఉన్న 2,446 చికిత్సలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఇక నుండి 3,255 చికిత్సలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు ప్రకటించారు. అయితే శుక్రవారం జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ సమావేశంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులే ఆరోగ్యశ్రీపై లేవనెత్తిన అనేక అంశాలు క్షేత్రస్థాయిలో ఈ పథకం అమలు ఎంత లోపభూయిష్టంగా ఉందో స్పష్టం చేస్తున్నాయి. అంతేకాదు అనేక ప్రజా సమస్యలు ఎంతగా పేరుకుపోయాయో ఈసమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలు విధితం చేస్తున్నాయి. ఆరోగ్య శ్రీ సేవల దగ్గర నుండి ధాన్యం కొనుగోలు వరకు అనేక సమస్యలు తిష్టవేశాయి. ఆరోగ్యశ్రీ సేవలు, జగనన్న హౌసింగ్ కాలనీల్లో మౌలిక వసతులలేమి, ధాన్యం కొనుగోలు – మద్దతు ధర, కృష్ణానది వరద నష్టాలపై స్వపక్ష సభ్యులే తీవ్రస్థాయిలో గళమెత్తడంతో నివ్వెరపోవడం మంత్రి జోగి రమేష్, జిల్లా ఉన్నతాధికారుల వంతైంది. ఆరోగ్య శ్రీ సేవలను పరిశీలిస్తే... ట్రస్టు నుంచి ఆమోదం వచ్చిన తర్వాతే చికిత్సకు అనుమతిస్తున్నారన్న అంశాన్ని సభ్యులు లేవనెత్తారు. అంతేకాదు నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో కూడా గుండెపోటు వచ్చిన రోగికి ముందుగా డబ్బులు డిపాజిట్ చేస్తేనే వైద్యం చేస్తున్నారన్న విషయం బహిరంగ రహస్యమే అయినా సభ్యులు ఈఅంశాన్ని ప్రస్తావించడంతో అధికారులు ఇబ్బందిపడ్డారు. స్పెషలిస్టుల్లేని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో సంబంధం లేని వైద్య సేవలందించడం వంటివి ప్రస్తావనకు వచ్చాయి. అన్ని ఆస్పత్రుల్లో వైద్యసేవలందించేలా, ఎంపానల్స్ ఆసుపత్రుల జాబితా దగ్గర నుండి వాటిలో అందించే వైద్య సేవల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని సభ్యులు స్పష్టం చేశారు. కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ సరిగా అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వల్ల ముఖ్యమంత్రి సహాయనిధికి వత్తిడి వస్తోందని, 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజల వద్దకు వెళ్లినప్పుడు చాలామంది ఆరోగ్యశ్రీ వైద్యం పొందలేకపోతున్నట్లు చెబుతున్నారని పలువురు ఎంఎల్‌ఎలు సమావేశం దృష్టికి తెచ్చారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎలా ఉపయోగించుకోవాలో కూడా చాలా మందికి తెలియడం లేదన్నారు. ఆరోగ్యమిత్రలను 24 గంటలూ అందుబాటులో ఉంచాలని, ఆస్పత్రుల జాబితాను డిస్‌ప్లే చేయాలని కోరారు. ఆరోగ్యశ్రీ పథకం అమలులో క్షేత్రస్థాయి పరిస్థితిని, అనేక లోపాలను సభ్యులు ప్రస్తావించడం మంచిదే. ప్రభుత్వం వీటిని సద్విమర్శలుగా భావించి సరిచేసుకుంటేనే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుంది.

అంతేకాదు 108 స్పందన కూడా ఎంత నిర్లక్ష్యంగా ఉందో జి.కొండూరు జడ్‌పిటిసి ప్రస్తావించిన అంశం విధితం చేస్తోంది. "రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని రక్షించడానికి 108కు ఫోన్‌చేస్తే వాహనం రావడానికి చాలా సమయం పట్టింది. ఇటువంటివి ప్రభుత్వ ప్రతిష్టకు మచ్చగా మారతాయి" అని చేసిన వ్యాఖ్యలపై అధికారుల సమాధానం కూడా సంతృప్తికరంగా లేదు. ఈ అంశంపై స్పందించాలని ఎన్‌టిఆర్ జిల్లా డిఎంహెచ్‌ఒను కోరినా ఆమె 108 కో ఆర్డినేటర్ వచ్చి వివరణ ఇస్తారని చెప్పడం, ఆయన అసలు సమావేశానికి రాకపోవడం అధికారుల బాధ్యతా రాహిత్యాన్ని తెలియజేస్తోంది. వైద్య రంగంపై జరిగిన చర్చలో పిహెచ్‌సిల మ్యాపింగ్, వాటి నిర్మాణంలో జాప్యం, విలేజ్ క్లీనిక్‌లలో మందులు, సిబ్బంది కొరత వంటి సమస్యలను సభ్యులు ప్రస్తావించారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో హృద్రోగ సంబంధిత శస్త్రచికిత్సల సౌకర్యం కల్పించాలనే విజ్ఞప్తిని ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాలి. అలాగే ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాలతో అధికారులు సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. ప్రభుత్వంవైపు నుండి కూడా తగిన సహకారం అందించి అమలు చేస్తేనే ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్యులకు వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి.

- ఎం.బి.నాథన్



పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడరూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను నివారించుకొని వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. విజయవాడ జక్కంపూడి గ్రామ పంచాయితీలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో శనివారం దోమ తెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రతే ప్రధాన మార్గమన్నారు. మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా తదితర వ్యాధులు క్రిమి కీటకాల ద్వారానే వ్యాపిస్తాయన్నారు. ప్రజలు వినియోగించి నిల్వ ఉన్న నీటి ద్వారా దోమలు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉందన్నారు. జక్కంపూడి జగనన్న కాలనిలో ప్రజలు జ్వరంతో బాధపడుతున్నారనే విషయం తమ దృష్టికి రావడంతో వైద్య అధికారులు జక్కంపూడి కాలనీలో జ్వర పీడితుల నుండి రక్త నమూనాలను సేకరించగా మలేరియా కేసులు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో వెయ్యి దోమ తెరలను పంపిణీ చేసేందుకు ముందుకొచ్చిన రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సమరంను అభినందిస్తున్నామన్నారు. కమిషనర్ స్వప్నిల్ దినకర్ ఫుడ్కర్ మాట్లాడుతూ నగరంలో విషజ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సమరం మాట్లాడుతూ దోమల నివారణకు ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యలకు తోడు ప్రజల సహకారం కూడా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారిణి జె.సునీత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణీ డాక్టర్ సుహాసిని, ఎంపిడివో భార్గవి, తహశీల్దార్ శ్రీనివాస్ నాయక్, ఉప ఎంపిపి వేమూరి సురేష్, జడ్పిటిసి సువర్ణరాజు, ఎంపిటిసిలు సైదాభి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

కీళ్లవాపు, నొప్పులను నిర్లక్ష్యం చేయొద్దు : కావ్యాదేవి

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: తరచుగా వచ్చిపోయే కీళ్లవాపు, కీళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయవద్దని, రక్తంలో యూరిక్ యాసిడ్ ఉంటే అసలు నిర్లక్ష్యం చేయకూడదని ప్రముఖ రుమటాలజిస్టు వైద్యులు డాక్టర్ ఎన్.కావ్యాదేవి అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో 'గౌటు వ్యాధి' అనే అంశంపై అవగాహనా సదస్సు శనివారం జరిగింది. ఈ సందర్భంగా కావ్యాదేవి మాట్లాడుతూ యూరిక్ యాసిడ్ అధికంగా ఉంటే గౌటు వ్యాధి కావచ్చని, ఇది గుండెజబ్బుకీ, మూత్రపిండాల ఫెయిల్యూర్‌కి కారణం కావచ్చని తెలిపారు. స్థూలకాయం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా తయారవుతుందన్నారు. రక్తంలో యూరిక్ యాసిడ్ ఎక్కువ అయినపుడు ఎక్కువమందిలో పాదానికి సంబంధించిన బొటన వేలు ఆకస్మాత్తుగా వాయడం, నొప్పి చేయడం, ఎర్రగా కందినట్లుగా కనపడటం, విపరీతమైన నొప్పి కలుగుతాయని తెలిపారు. మరికొంత మందిలో మోచేయి, మణికట్టు, కీలు, చేతివ్రేళ్లు, మోకాలు కీళ్లు, కాలి వేళ్లు వాయడం, బాగా నొప్పి చేయడం ఉంటాయన్నారు. విటమిన్–సి, ఎక్కువగా ఉంటే పండ్లని భుజించడం అవసరం అన్నారు. నిమ్మరసం, జింజర్, అల్లం రసం, తీసుకోవాలన్నారు. రోజుకు 4 నుండి 5 లీటర్ల నీళ్ల తాగాలన్నారు. ఆహారం విషయంలో జాగ్రత్తలు, స్థూలకాయం తగ్గించుకోవడం, రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలని తెలిపారు. గౌటు వ్యాధి పూర్తిగా అదుపులో ఉంచుకోవడానికి మందులు జీవితాంతం వాడాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం అధ్యక్షత వహించగా, గైనకాలజిస్టు డాక్టర్ జి.మారు పాల్గొన్నారు.



సంతూర్ నూతన ఉత్పత్తుల రీలాంచ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటినింగ్ బ్రాండ్ సంతూర్ ఉత్పత్తులను రీలాంచ్ చేసినట్లు సంస్థ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ కె.నీరజ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంతూర్ ఉత్పత్తుల్లో క్లాసిక్ చందనం, పసుపు ఉన్న సబ్బు, సంతూర్ ఆరెంజ్ లను రీలాంచ్ చేసినపట్లు తెలిపారు. ముఖ్యంగా వినియోగదారులు ఎప్పటికపుడు కొత్త దనం కొరుకుంటున్నారని వారి అభిరుచికి అనుగుణంగానే తమ సంస్థ నూతన ఉత్పత్తులను అందిస్తుందని తెలిపారు. సరికొత్త ప్యాక్‌తో తీసుకువచ్చినట్లు తెలిపారు.

పెండింగ్ పాఠ్యపుస్తకాలివ్వాలి : ఎస్‌ఎఫ్ఐ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పెండింగ్‌లో ఉన్న పాఠ్యపుస్తకాలను వెంటనే విద్యార్థులకు అందచేయాలని కోరుతూ ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుకకు ఎస్.ఎఫ్.ఐ. ఎన్‌టిఆర్ జిల్లా ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందచేశారు.



ఈసందర్భంగా ఎస్‌ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు ముగిసినా నేటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందలేదన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో తరగతి గదులు లేక పాఠశాలలో చదివే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తరగతి గదులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు జి.గోపీనామక్ పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలతో అభివృద్ధికి బాటలు : డిసిపి



మాట్లాడుతున్న డిసిపి విశాల్ గున్నీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు వారి రంగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని విజయవాడ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ విశాల్ గున్నీ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల 58వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చోటుచేసుకున్న మార్పులను విద్యార్థులు గమనించాలన్నారు. నిరంతరం తమ రంగాలను గమనిస్తూ ముందుకు సాగితేనే ఏ రంగంలోనైనా భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థులను ఆ దిశగా ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అధ్యాపకులు కృషి చేయాలన్నారు. విజయవాడ వెస్ట్‌జోన్ ఏసీపీ డాక్టర్ కే. హనుంతరావు మాట్లాడుతూ పాతబస్తీలో అనేక దశాబ్దాలుగా విద్యారంగ వికాసానికి కేబీఎన్ కళాశాల అండగా ఉందన్నారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనుకుంట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ సిబ్బంది అంకిత భావం వలనే తమ యజమాన్యం విద్యాసంస్థలను అభివద్ధిపథంలో ముందుకు తీసుకెళు న్నామన్నారు. అనంతరం ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. తొలుత బీసీఏ విద్యార్థి జీ. మౌనమాధవి ఆంధ్రనాట్యంతో అలరించింది. ఈ కార్యక్రమంలో కెబిఎన్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, హిందూహైస్కూల్స్ కమిటీ కోశాధికారి గోళ్ల బాబావిజయకుమార్, కళాశాల కోశాధికారి అన్నం రామకష్ణారావు, కమిటీ సభ్యులు జలూరి నాగశ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-భవానీపురం: టిడిపి సీనియర్ నాయకులు, కేశినేని ఫౌండేషన్ ట్రస్టీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్‌మీరా సహకారంతో పశ్చిమ నియోజకవర్గంలో నడుస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్ శనివారం 45వ డివిజన్ సితార సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగోతి రామారావు, పత్తి నాగేశ్వరరావు, తుపాకుల రమణమ్మ, పెద్ది సతీష్, పెద్ది శ్రీను, రేగల్ల వెంకట్రావు, పేరం సత్యనారాయణ, కొల్లి శారద పాల్గొన్నారు.

పోతులూరి జయంతి

ప్రజాశక్తి-భవానీపురం: శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి 414వ జయంతి శనివారం గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ అధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ జెఎసి అధ్యక్షులు దుర్బేసుల హుస్సేన్, అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మాదాల తిరుపతిరావు యాదవ్, వెంకట్ మహేశ్వర్ ట్రస్ట్ చైర్మన్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

